స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 31 | డిసెంబర్ | 2024 | పేజీలు : 21




## ఐలోని మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్



2 లో

తుపాకీ,తూటాలు విక్రయించడానికి ప్రయత్నించిన

## ఐదుగురి అరెస్ట్

పరారీలో మరో నిందితుడు

తుపాకీ,తూటాలు,కారు ఐదు మొబైల్ ఫోన్ల స్వాధీనం

మహబూబాబాద్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, సీసీఐ ఎస్ఐ తాహెర్ బాబా,పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ఎస్.ఆర్.కేకన్




7 లో



# ఇట్స్ పార్టీ టైం!

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 30, అరే మామా.... ఎక్కడున్నవ్‌రా? 31 కోసం ఒక ప్లేస్ జూసినం మస్తుందిరా బై అంటూ యువత సిద్ధం అవుతుంది. పాత సంవత్సరానికి వీడ్కోలు.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొత్త సంవత్సరానికి గ్రాండ్ గా వెల్ కం చెప్పేందుకు యువత రకరకాల ప్లాన్స్ చేస్తుంది. ధూమ్... ధామ్ గా చిల్ అయిందుకు కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం కావాల్సిన సరంజామాను ఇప్పటి నుంచే సమకూర్చుకుంటున్నది. పాత సంవత్సరానికి వీడ్కోలు... కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహించేందుకు మిగతా 2లో..

చిల్ అండ్ సేఫ్

న్యూ ఇయర్ కు గ్రాండ్ గా వెల్ కం చెప్పేందుకు రెడీ

వెల్కమ్ ప్లాన్స్ లో ఒక్కొక్కరిది ఒక్కో వెరైటీ

చిల్ అయ్యేందుకు నానా అడ్డ దారులు

కట్టడి చేసేందకు సిద్దమైన పోలీసులు









## పేకాట రాయుళ్ల అరెస్ట్



శాయంపేట, డిసెంబర్ 30, ( సూర్య న్యూస్) : పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం మాందారిపేట శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు శాయంపేట పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని మరో ఇద్దరు వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరి వ్యక్తుల నుండి 8100 రూపాయలు మరియు పేకముక్కలను స్వాధీనపరుచుకున్నా మన్నారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పరమేశ్ తెలిపారు.

## ఆర్యవైశ్య సంగం జిల్లా సలహాదారులుగా కృష్ణమూర్తి, రాజయ్య





జఫర్ గడ్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా సలహా సంఘం సభ్యులుగా జఫర్గడ్ మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి రాజయ్య అదేవిధంగా తమ్ముడు పెల్లి జి గ్రామానికి చెందిన చిటిమల్ల కృష్ణమూర్తి జిల్లా సలహా సంఘం సభ్యులుగా నియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమ తులైన జిల్లా సలహాదారులు మాట్లాడుతూ జిల్లా సంఘంలో సలహా సంఘం సభ్యులు నియమించినం దుకు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల సమస్యలపై హక్కుల కొరకే నిరంతరం కృషి చేస్తానని అలాగే జఫర్గడ్ ఆర్యవైశ్య అభివృద్ధితోపాటు సభ్యులకి ఎలాంటి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలకు ఐదు రోజులు సెలవు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్30,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని శివసాయి కాటన్ ఇండస్ట్రీస్ అలాగే రాజవరం గ్రామ పరిధిలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్ రెండు మిల్లులకు 5 రోజులు సెలవులు ఉంటాయని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ సోమవారం తెలిపారు.1తారీకు బుధవారం నూతన సంవత్సర సెలవు అదేవిధంగా జిన్నింగ్ మిల్లులలో పత్తి నిలువలు పేరుకు పోయినందున సీసీఐ వారి కోరిక మేరకు 2,3 గురు,శుక్ర వారాల్లో సెలవు.4 శనివారం వారాంతపు సెలవు,5 వ తారీకు సాధారణ సెలవు ఉంటుందని తెలిపారు.కావుమ రైతులు పైన తెలిపిన తేదీలలో సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తమ పత్తిని తీసుకువచ్చి ఇబ్బందులకు గురి కావద్దన్నారు.తిరిగి 6 వతేది సోమవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు పున:ప్రారంభమవుతాయని పై విషయాన్ని రైతులు గమనించాలని చైర్ పర్సన్ తెలియజేశారు.

# ఇట్స్ పార్టీ టైం!

మొదటి పేజీ తరువాయి..

సిద్ధం చేస్తున్నారు. దాదాపు ఏడాది మొత్తం పార్టీలకు సై అనే జోష్ వయసులకు అతీతంగా సిటిజనుల్లో కనబడుతంది. అందునా ఏడాది ప్రారంభంలో వచ్చే సందడి, పార్టీలకు పెద్దన్న లాంటి న్యూ ఇయర్ పార్టీని దాదాపు పార్టీ లవర్స్ ఎవరూ మిస్ కారు. మన హ్యాపీ నెస్ ని షేర్ చేసుకోవడానికి ఫ్రెండ్స్, ఫ్యామిలీ కలిసి చేసుకునే మిగిలిన పార్టీ స్ తో పోలిస్తే ఇది డిఫిరెంట్. దాదాపు ప్రపంచం అంతా మనతో కలిసి చేసుకునే ఫెస్టివల్ ఇదొక్కటే అని యువత పేర్కొంటుంది. ఎలాంటి వేడుకలు, ఈవెంట్స్ నిర్వహించినా అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని పోలీసులు చెబుతున్నారు.

### ఫ్యామిలీ తో వెళ్లితే అలా...

కుటుంబ సమేతంగా న్యూ ఇయర్ వేడుకల్ని జరుపుకునే వారు. తమకు సభ్యత్వాలు ఉన్న క్లబ్లో మరికొన్ని కుటుంబాలతో ఎవరో ఒక ఇంట్లో సెలబ్రేట్ చేసుకోవడం వంటివి చేసే వారు. మరి కొన్ని కుటుంబాలతో ఎవరో ఒక ఇంట్లో సెలబ్రేట్ చేసుకోవడం వంటివి చేస్తున్నారు. అదే




ఫ్రెండ్స్ తో కలిసి ఎంజాయ్ చేసే వారు ఎక్కువగా ఓపెన్ పార్టీలను సెలక్ట్ చేసుకుంటుంటే ప్రేమికులు మాత్రం రిసార్ట్స్ , శివార్లలో జరిగే ఈవెంట్స్ ని ఎంచుకుంటున్నారు.

## ఐలోని మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ (30) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం కాకతీయ కాలంలో కొలువుదీరిన మల్లికార్జున స్వామి ఆలయం భక్తులకు ఐలోని మల్ల న్నగా దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి





మాసంలో మొదలవుతున్న సందర్భంగా జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్స్ బందోబస్తు సంబంధిత జాతర ఏర్పాట్లను ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పర్వతగిరి సిఐ రాజగోపాల్ గౌడ్ అయినవోలు ఎస్ ఐ శ్రీనివాస్ దేవాలయ కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శ్రీ నారాయణ విద్యార్థుల ఎంపిక



గణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు భూపాలపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు 45 కేజీల విభాగంలో ఉదయ్ తేజ్, అక్షిత, 47 కేజీల విభాగంలో ఆర్ రేవంత్, రక్షిత, 67 కేజీల పట్టిక ఎండి నూరుద్దీన్, 70 కేజీల విభాగంలో ఏ సుజిత్,లు ఎంపిక కాగ హన్మకొండ జేఎన్ఎస్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో ఈ నెల 30నుండి వచ్చే నెల రెండు వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ ఎన్ .రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ , ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి పిఇటి దేవేందర్ , కార్తీక్ లు అభినందించారు.



## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ ల బహూకరణ

గణపురం రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు మచ్చిక పోశాలు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగరాజు సోమవారం టీ షర్ట్ లను బహూకరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అందులో భాగంగానే తన వంతుగా క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లను అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో క్రీడాకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని నాగరాజు అన్నారు.

## న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### వెంకటాపురం మండల సిఐ బండారి కుమార్



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్ : న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెంకటాపురం మండల ప్రజలకు సీఐ బండారి కుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ రాత్రి 12.30 గంటల వరకే నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. డీజేలు, మ్యూజిక్ సిస్టమ్స్, టపాసులు కాల్చడానికి ఎలాంటి అనుమతులు లేవని వివరించారు.ఈ వేడుకలతో ఇతరులకు ఇబ్బధులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. మద్యం సేవించి రోడ్లమీద వాహనాలు నడిపితే జరిమానా తో పాటు జైలు శిక్ష పడుతుందని, అలాగే ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, ఇస్తే సంబదిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించడం తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని గుర్తు చేశారు. మద్యం తాగి రోడ్లపై కేకులు కట్ చేయడం వంటివి చేయరాదని, ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమించి వేడుకలు నిర్వహిస్తే 100 నంబర్ కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు వెంకటాపురం మండల ఎస్సై కొప్పుల తిరుపతిరావు పాల్గొన్నారు.

## కోట గుళ్ళ లో ఘనంగా సోమవతి అమావాస్య పూజలు

### గణపేశ్వరుడు, నందీశ్వరునికి రుద్రాభిషేకం

### పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ

### భారీగా తరలివచ్చిన భక్తజనం

గణపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం సోమవతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి, పంచామృతాలతో రుద్రాభిషేక నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని, భవాని మాతను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు సోమవతి అమావాస్య సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.







## తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

### ఉద్యమకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### అజంజాహి మిల్లు కార్మికులకు నివాస స్థలాలను కేటాయించాలి

### భూ కబ్జాదారుల నుండి అజంజాహి స్థలాన్ని రక్షించాలి

### తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు - సోమ రామూర్తి



గీసుగొండ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇచ్చి వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఉద్యోగాల అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ రామ్మూర్తి డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ రైతు భవన్ కార్యలయంలో సోమరామూర్తి అద్యక్షత సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం, శాంతిసంఘం జిల్లానాయకులు డాక్టర్ అనిక్ సిద్ధిక్ , తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సోమిడి శ్రీనివాస్,మహిళా ప్రతినిదులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి 80 మంది ప్రతి నిదులు పాల్గొన్నారు.వరంగల్ తూర్పు, వరంగల్ పడమర,వర్ధన్నపేట,పరకాల నియేజక వర్గాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సోమ రామ్మూర్తి మాట్లాడుతూ తెగబడి కొట్లాడి తెలంగాణను సాదించుకున్నాక కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో కళాకారుల పేరుతో కేవలం 3,4 వందల మందికి మాత్రమే కొలువులు ఇచ్చారని,మెజారిటీ పోరాట యోదులను మరిచి నిర్లక్ష్యం చేశారని, ఉద్యమంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించిరని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాట సమరయేదులను గుర్తించి గౌరవించి సమరయోధుల పెన్షన్ ను ఇచ్చారు.అంతేగాక గతంలో ఇదే గడ్డమీద జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధులను గుర్తించటం కూడా జరిగిందన్నారు. 1969లో మొదలై మొన్నటి వరకూ సాగిన ప్రత్యేక తెలంగాణరాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన పోరాట యోదులను నేటికి గుర్తించక పోవడం విచారకరం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విదానాలను ఈసడించుకున్న ప్రజలు బీఆర్ఎస్ (కెసిఆర్)ను గద్దెదించి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలను విశ్వసించి గెలిపించారని అన్నారు.ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమించి తద్వారా ఉద్యమకారులను గుర్తించా లి,గౌరవ ప్రధంగా గుర్తింపు కార్డుల మంజూరు చేయాలి.స్వంత ఇండ్లు లేని ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలా న్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందన్నారు.తెలంగాణకు తల మాణికంలాగా ఉండిన వరంల్ లోని ఆజాంజాహి మిల్లు తొలిగించటం దారుణమన్నారు.నష్టపోయిన కార్మికుల కు మిల్లు భూముల్లోనే కొంత బగాన్ని ఇంటి స్దలాలకు కేటాయించాలని, కోర్టు ఉత్తర్వులున్నాయని,బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేసిఆర్ దానిని అమలు చేయలేదని, చేయాలని ఎన్నికలకు ముందు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి గా ఉన్నారని, వెంటనే ఆజాంజాహీ కార్మికులకు న్యాయం చేయాలని,అలాగే మిల్లు భూములను జ్యుడిసియల్ ఎంక్వరీ జరిపించి భూకబ్జా దారుల నుండి రక్షించి ప్రభుత్వ ప్రయోజనాలకు ఉప యోగించాలని,నిజంగా నష్టపోయిన ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులతో పాటు తెలంగాణ ఉద్యమంలో నష్ట పోయిన కళాకారులకు ఉద్యోగ అవకాశలను కల్పించాలని ఉద్యమ కారులకోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని డిమాండ్ చేసారు



# సరస్వతి పుష్కరాలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## భక్తులకు సమగ్ర సమాచారం అందేలా చూడాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్:సరస్వతి పుష్కరాలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని భక్తులకు సమగ్ర సమాచారం అందేలా చూడాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, పంచాయతీ రాజ్, సమాచార, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్యలు నివారించేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. ఏర్పాట్లు సమాచారం భక్తులు సులభంగా తెలుసుకోవడా నికి వీలుగా మ్యాపింగ్ తయారు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎప్పటి కపుడు వ్యర్థాలు తొలగింపుకు ప్రత్యేకంగా పారిశుధ్ధ్య సిబ్బందిని, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని డిపిఓకు





సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్ల గుర్తించడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి నిల్వాలు, శౌచాలయాలను ప ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై ఇచ్చిన నివేదిక ఆధారంగా పరిశీలన చేసి మార్పులు, చేర్పులు ఉంటే మళ్ళీ ఇవ్వాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎలాంటి విద్యుత్ అంతరాయం రాకుండా పుష్కర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఆటకం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాల ప్రాధాన్యాన్ని భక్తులకు తెలియజేయడానికి సమాచార శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. రవాణా శాఖ ప్రత్యేక బస్సులు నడిపించి , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పుష్కరాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈ ఓ మారుతి, మహదేవ పూర్ తహసిల్దారు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న



జఫర్ గడ్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో అన్ని దానంలోకి అన్నదానం మిన్న అని ఆర్య సంఘం జిల్లా నాయకులు మండల నాయకులు అన్నారు జఫర్గడ్ మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి అమావాస్య రోజు జఫర్గడ్ మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఆర్యవైశ్యులు సేవారంగంలో ముందు వరుసలో ఉన్నారని తెలిపా రు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా సలహాదారులు చిటీ మల్ల కృష్ణమూర్తి. అంచురి యుగంధర్. శ్రవణ్ కుమార్ ధంశెట్టి రామయ్యా. ఇమ్మడి అశోక్, బజ్జూరి మణికాంత్. బోనగిరి నాగరాజు. హరి శంకర్. పూర్ణచందరు సంతోష్ దొడ్డ రాజు నాగార్జున . చల్మయ్య. మెడికల్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ అర్బన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్= ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనగామ మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన ఎన్. ప్రమీల, ప్రజాపాలన (ఇందిరమ్మ ఇల్లు) లో తన పేరును చేర్చి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా చౌడూరు గ్రామానికి చెందిన ఇనుముల నర్సయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ నాన్న సాధా బైనామా ద్వారా కొనుగోలు చేసిన 1-00 గుంటల భూమిని తన పేరు మీదకు మార్చి, ధరణిలో ఎక్కించి, ఆన్లైన్ లో నమోదు చేసి, పాసు బుక్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. చిల్పూర్ మండలానికి చెందిన ఆవుల వెంకటయ్య తన రెండున్నర ఎకరాల భూమికి పాస్ బుక్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు. జనగామ జిల్లా కేంద్రంలోని శివాలయం వీధికి చెందిన చందా లక్ష్మణ్ రావు స్టేషన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న తన ఇంటిని అనుమతి లేకుండా రికార్డులో ఇంటి పేరు మార్చిన దాని గురించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దేవరుప్పుల మండలానికి చెందిన కె. నానాజీ తన రెండు గుంటల భూమిలో ఇంటిని నిర్మించుకున్న క్రమంలో ఇంటి నంబర్ ఇవ్వకపోవడం గురించి అర్జీ చేశారు. ప్రజావాణిలో మొత్తం 69 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన



ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, సూచనలు చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మాట్లాడుతూ అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 80 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వే ప్రక్రియను నిత్యం పర్యవేక్షిస్తూ, సర్వేయర్ లకు దరఖాస్తులను లక్ష్యాల వారీగా కేటాయించి, వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిఆర్డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఉత్పత్తుల ఎగుమతుల్లో వసతులు కల్పిస్తాం

**ఎగుమతుల్లో అవకతవకలు జరగరాదు**

**కలెక్టరేట్ లో ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశం**

**ఎగుమతులపై సంబంధిత అధికారులకు**

**ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య**



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం,గ్రానైట్,మిరపకాయలు,టెక్స్టైల్ ఉత్పత్తులు



ఎగుమతి అవుతున్నాయని అన్నారు. ఎగుమతి దారుల సమస్యలను తెలియజేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. పత్తి, మిర్చి,ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డి జి ఎఫ్ టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్గా ,ఎల్ డి యం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గత సంవత్సరం కన్నా జిల్లాలో

# స్వల్పంగా నేరాల సంఖ్య పెరిగింది



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్:గత సంవత్సరం కన్నా జిల్లాలో నేరాల సంఖ్య స్వల్పంగా పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతయ్యామని, జిల్లాలో శాంతి భద్రతలు అదుపులేనే ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 2024 సంవత్సరం కు సంబంధించిన వార్షిక క్రైం రిపోర్టు పై నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎస్పి మాట్లాడుతూ 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై మీడియా సమావేశంలో వివరించారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పి అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తో పాటు, 2024 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ, ఇతర విఐపి ల పర్యటనలు, వివిధ పండగల సమయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు ఎస్పి తెలిపారు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 3062 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం

**శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయి**

**మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

**విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

డిసెంబర్ 27 వరకు 3306 కేసులు నమోదు అయ్యాయని, ఎస్పి వివరించారు.వివిధ రకాల నివారణా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించగలిగామని, ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ లను గణనీయంగా తగ్గించామని, నేరాలకు పాల్పడకుండా నియంత్రిస్తూ, ప్రజలకు భరోసా కల్పించామని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భరోసా సెంటర్ల ఏర్పాటు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లపై పాఠశాల, కళాశాలల, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, భరోసా నింపామని ఎస్పి పేర్కొన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో దొంగతనాలు నివారణ కోసం సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించామని, డ్రగ్స్, గంజాయిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ రమేష్ లు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులచేతుల మీదుగా అందజేశారు. సోమవారం వెంకటాపురంమండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గలబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,మాజీ జడ్పీటిసి పాయం రమణ, కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు, గాంధార్ల నాగేశ్వరరావు, మద్దు కూరి ప్రసాద్, మాజీ ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి గార్లపాటి రవి రమేష్ బాబు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి1న గీసుగొండ

## జాతర వేలం పాటలు

గీసుగొండ డిసెంబర్30 మేజర్ న్యూస్ (సూర్య)జనవరి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గీసుగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ( గీసుకొండ జాతర) సందర్భంగా జనవరి 1వ తేది బుధవారం ఉదయం 8గంటలకు గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.ఈ సందర్భంగా జాతర ముఖ్య పనులకు సంబంధించి వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఏనుగుల సాంబ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామస్థులు ఈ వేలం పాటలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన

## జఫర్ గడ్ ఆదర్శ కళాశాల విద్యార్థిని



జఫర్ గడ్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 3,4 వ తారీకున హనుమకొండ జిల్లా బాక్సింగ్ హాల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల బాక్సింగ్ పోటీలలో జఫర్ గాడ్ ఆదర్శ కళాశాల విద్యార్థిని కే కావ్య ఇఉఇ–2 అద్భుతమైన ప్రతిభ కనబరి ₹49 వెయిట్ కేటగిరీలో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ (రెండవ స్థానం) సాధించడం జరిగిందని జఫర్గడ్ ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిని అభినందించి జాతీయస్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థిని ఈ విధంగా తీర్చిదిద్దిన పీఈటీలు బి రాజు, ఏ శ్రీనాథ్ లను ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# శభాష్...మానుకోట జిల్లా పోలీస్




కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): తుపాకీ,తూటాలను విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ఓ ముఠాను పోలీసులు చాకచక్యంతో పట్టుకొని అరెస్టు చేయగా ప్రజలు శభాష్.. మానుకోట జిల్లా పోలీస్ అని అభినందిస్తున్నారు. కాగా నిందితులను చాక చక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్, సీసీఐ ఎస్ ఐ తాహెర్ బాబా తో పాటు పోలీసు సిబ్బందిని మహబూ బాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ అభినందిం చారు.సోమవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తెలిపిన వివరాల ప్రకారం..2020 సంవత్సరంలో ఒక గంజాయి కేసులో మహబూబాబాద్ జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన అందెం గోపి, రాజస్థాన్ కు చెందిన ప్రవీణ్ భారతి రాజమండ్రి జైలుకు వెళ్లగా అక్కడ వీరికి కేరళ రాష్ట్రానికి చెందిన జయరాం, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన చంద్రశేఖర్ లు పరిచయం అయ్యారు. ఒడిస్సా కు చెందిన చంద్రశేఖర్ తో జయరాం తనకు వ్యాపార పరంగా ఒక తుపాకీ కావాలని అడుగగా ఈ విషయమై చంద్రశేఖర్ అందెం గోపిని అడిగాడు. గోపి రాజస్థాన్ కు చెందిన ప్రవీణ్ భారతికి చెప్పగా, అతను రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ వద్ద గోపికి ఒక తుపాకీ, 2 తూటాలు ఇప్పించాడు. తర్వాత చంద్రశేఖర్ అట్టి తుపాకీ వద్దని చెప్పగా దానిని అమ్మడానికి వారు తమ వద్ద ఉన్న కారు టీజీ 25 టీ 0335 లో తుపాకిని పెట్టుకుని తిరుగుతున్నారు. ఈనెల 29వ తేదీన సాయంత్రం కేసముద్రం

తుపాకీ,తూటాలు విక్రయించడానికి ప్రయత్నించిన ఐదుగురి అరెస్ట్

పరారీలో మరో నిందితుడు

తుపాకీ,తూటాలు,కారు ఐదు మొబైల్ ఫోన్ల స్వాధీనం

మహబూబాబాద్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, సీసీఐ ఎస్ఐ తాహెర్ బాబా,పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ఎస్.ఆర్.కేకన్




పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కేసముద్రం లోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ కారును పోలీసులు ఆపి తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న ఒక తుపాకీ, రెండు తూటాలు, నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకొని పంచుల సమక్షంలో వారిని విచారించగా వారు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ వద్ద ఒక తుపాకీ,రెండు తూటాలు కొనుగోలు చేశామని, దానిని ఇక్కడే ఎవరికైనా ఎక్కువ ధరకు అమ్ముదామని తమ వద్ద ఉన్న కారులో పెట్టుకుని




తిరుగుతున్నామని చెప్పి తాము కేసముద్రం మండలంలోని వీరారెడ్డి పల్లిలోని ఒక కిరాణం షాపులో దొంగతనం, నెక్కొండ మండలం రెడ్లవాడ దగ్గరలోని ఓ తండాలో మేకల దొంగతనం చేసినట్లు వారు ఒప్పుకున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్ రాం నాథ్ కేకన్ తెలిపారు.దీంతో వారి వద్ద నుండి దొంగిలించబడిన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. కాగా ఈ కేసులో మిగిలిన నిందితులను సైతం త్వరలో పట్టుకుంటామని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు. ఈ కేసును మహబూ బాబాద్ రూరల్ సీఐ సర్వయ్య విచారణ జరుపుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్, సీసీఐ ఎస్ ఐ తాహెర్ బాబా తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ అభినందించి రివార్డులు అందజేశారు.

**అరెస్ట్ అయిన వారిలో....**

మహబూబాబాద్ జిల్లా, సీరోల్ మండలం , చింతపల్లి గ్రామానికి చెందిన అందెం గోపి, రాజస్థాన్ రాష్ట్రం, జాలోర్ జిల్లా, అహోర్ మండలం, నీల్ కార్ గ్రామమునకు చెందిన గోసామి ప్రవీణ్ భారతి, కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామానికి చెందిన మాధవ పెద్ది శ్రీకాంత్ రెడ్డి, సిరోలు మండలం, చింతపల్లి గ్రామానికి చెందిన దొంత గాని సందీప్, వరంగల్ జిల్లా, బట్టుపల్లి గ్రామానికి చెందిన మెరుగు సిద్ధార్థ ఉండగా రాజస్థాన్ కు చెందిన ఇమ్రాన్ ఖాన్ పరారీలో ఉన్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తెలిపారు.

## వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితా ప్రచురణ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితాను ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాను రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాల యాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు తమ వివరాలను సరి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలాని అదనపు కలెక్టర్(రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి అన్నారు.సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాల్లో జారీ చేశారు.ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు మండలం, మదనతుర్తి గ్రామానికి చెందిన బి.రజిని కుమార్, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడను అని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాల్సిందిగా దరఖాస్తు చేశారు.మహబూబాబాద్ పట్టణంకు చెందిన గాండ్ల ముత్తయ్య, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.ఇనుగుర్తి మండలం , చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దేవి, తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ మండలం, రెడ్యాల గ్రామం కు చెందిన సిహెచ్ లింగం, ఉషాన్, లు గ్రామ పరిధిలో ఉన్న రైస్ మిల్లుల వ్యర్థాల వలన తమ వ్యవసాయ భూములలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉందని చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు.ఇలా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా (104) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి



కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఇఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, సర్ నమస్తే డిహెచ్ఓ మరియన్న, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు రుణాలు అందించి

# వారి అభ్యున్నతికి కృషి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు



ములుగు రూరల్ డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య): మహిళా సంఘాలు సభ్యులకు రుణాలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు సూచించారు. ములుగు మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య కార్యాలయంలో వీఓఏ ల రివ్యూ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సంఘంలో లేని సభ్యులందరినీ సంఘంలో చేర్పించాలని, ప్రతి గ్రామంలో ఎఫ్ పీజీ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్ )లు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పాల ఉత్పత్తులను పెంచడానికి మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందించి పాడి గేదెలు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. పెరటి కోళ్ల పెంపకం పై అందరికీ అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచాలని సూచించారు. అనంతరం



నూతన సంవత్సర వేడుకల్లో ముందస్తుగా కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అదనపు కలెక్టర్ గారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సతీష్, ఏపిఎం మహమ్మద్ పాషా, సీసీలు జవహర్, చంద్రమౌళి, సాంబయ్య, భీమా, లక్ష్మి, విజయ, సునీత, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు



హనుమకొండ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య; పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్ళు, కాటన్ బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత రాణి పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ సమానత్వంతో మెలగాలి

### తహసిల్దార్ సత్యనారాయణ

శాయంపేట, డిసెంబర్ 30, (సూర్య న్యూస్ ) : ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా మెలగాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలోని దళిత కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా తహసీల్దారు సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్,ఎన్పీడీసీఎల్ ఏఈ చందూలాల్,ఏపీఎం శ్రీధర్ రెడ్డి,ఐట్జి రమేష్, సీసీ కేదారి, దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ప్రభావం విద్యార్థులపై పడకుండా చూడాలని డీఈవోకు వినతి



ములుగురూరల్, డిసెంబర్ 30( మెజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న సమ్మె ప్రభావం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలపై పడుతుందని, సమ్మెతో విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ములుగు అసెంబ్లీ అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్ ములుగు డీఈవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం జిల్లా ఇంచార్జి పసులది ముఖేష్,అజయ్ కుమార్ మాట్లాడుతూ కొద్దీ రోజుల్లో 10 తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు సమ్మె కు వెళ్లడంతో విద్యార్థులకు విద్య బోధన కొరతతో తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రాధమిక స్థాయి విద్య, ఇంటర్ విద్య స్థాయిలో కూడా సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు సమ్మెలో భాగస్వామ్యం అవడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులతో తక్షణమే చర్చలు జరిపి విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమ్మె చర్చల విషయంలో ప్రభుత్వం కాలయాపన జరిగే పరిస్థితులు ఉన్నట్లయితే విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ మార్గంలోనైనా విద్యార్థులకు ఎలాంటి లోటు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఈవోను వినతి పత్రంలో కోరారు.

# వ్యవసాయ పరికరాలను ఇంటి వద్ద నుండి కొనుగోలు చేసుకోవచ్చు

### కిసాన్ టెక్ మొబైల్ యాప్ ప్రారంభం

### కిసాన్ టెక్ మొబైల్ యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు

### రైతుల కోసమే ఈ యాప్ ను ప్రత్యేకంగా రూపొందించాం

### కిసాన్ టెక్ మొబైల్ యాప్ యజమాని ఓం ప్రకాష్

కమలాపూర్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :అతి తక్కువ ధరలో రైతులు వారి ఇంటి వద్ద నుండి వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసుకోవచ్చని కిసాన్ టెక్ మొబైల్ యాప్ యాజమాని నాగుల ఓం ప్రకాష్ తెలిపారు. సోమవారం కిసాన్ టెక్ మొబైల్ యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ టెక్ మొబైల్ యాప్ ను రైతుల కోసమే ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. రైతులు గంటల



తరబడి షాప్ లలో పరికరాల కొనుగోలు కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా తమకు కావలసిన వ్యవసాయ పరికరాలు కిసాన్ టెక్ మొబైల్ యాప్ ద్వారా ఆర్డర్ పెడితే ఇంటి వద్దకే తెచ్చి ఇస్తామన్నారు. ఈ యాప్ ని ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. ఇందులో తాటిపత్రిలు, చెట్లు కట్ చేయడానికి రంపాలు, పిచికారి కోసం స్ప్రేయర్, పీవీసీ పైప్స్, విత్తనాలు నాటే సీడ్ డ్రిల్లర్ వంటి అనేక పరికరాలు ఈ యాప్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాంబాబు, తుమ్మ రఘుపతి, కార్తీక్, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజావాణి దరఖాస్తులను

## సత్వరమే పరిష్కారించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను జిల్లా కలెక్టర్ కు ప్రజలు అందించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్: ప్రజావాణిలో ప్రజలు అందచేసిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 25 దరఖాస్తులను పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించి, సమాచారం ప్రజావాణి వెబ్సైట్లో అప్ లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను

# సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్

వరంగల్, 30 డిసెంబర్ 2024 :ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై (122) ఆర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించి ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ఆయా సమస్యలను మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.నేటి ప్రజావాణి లో రెవెన్యూ శాఖకు సంబంధించి 36, జిల్లా పరిషత్ 18, కలెక్టరేట్ 10, జి డబ్ల్యు ఎం సి- 8, డి ఆర్ డి ఓ-6, జిల్లా పంచాయతీ అధికారి -8, విద్యాశాఖ -6, లీడ్ బ్యాంక్ మేనేజర్-5, వైద్య ఆరోగ్య శాఖ-5, పోలీస్ శాఖ-4,ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన కలెక్టర్ ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్





డాక్టర్ సత్య శారదా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్లో సర్వేయర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అరుణ ఫర్టిలైజర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణమైన అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం అరుణ ఫర్టిలైజర్ షాప్ యజమాని గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ఆంగ్ల సంవత్సరంలో రైతులకు పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవనం సాగించాలని తెలిపారు.

## ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో

# పాత్రికేయుల సమావేశం



**కుంటుపడుతున్న ఏజెన్సీ విద్య పైన ఆందోళన వ్యక్తం చేసిన సంఘాలు**

**విద్యార్థుల జీవితాలను నాశనం చేసే హక్కు అధికారులకు ఎవరిచ్చారని మండిపాటు**

**ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి, డిడిల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్**

**నాలుగు నెల్ల నుండీ పాఠశాలలు మూతపడితే ఏమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు**

**ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించాలి... ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలి**

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్ : మండలం లోని ముత్తారం, కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని విద్యా శాఖా అధికారి పైన ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు ఏటూరునాగారం ఐటీడీ ఏ అధికారులు ఏజెన్సీ విద్యను నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖా విశ్రాంతి భవనం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక ఒక్కోటి మూత పడుతున్నాయన్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయుల నియమించడం లేదన్నారు. వెంకటాపురం మండలం లోని ముత్తారం, కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని విద్యా శాఖా అధికారి పైన మండిపడ్డారు. రెండు పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గత నాలుగు నెల్లుగా ఉపాధ్యాయులను నియమించ కుండా విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు విద్యాశాఖ అధికారి అని అన్నారు. ఏజెన్సీ



కి పట్టిన దరిద్రం అన్నారు. గిరిజన విద్యను దిగజార్చిన నయ వంచకుడు అన్నారు. విద్యా శాఖా అధికారి చేసిన తప్పులను ప్రాజెక్ట్ అధికారి సమర్థించడాన్ని ఏజెఏసి తీవ్రంగా తప్పు పట్టింది. 317 జి ఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య మరింత పతనావస్థకు చేరువయిందన్నారు. నాణ్యమైన ఆంగ్ల విద్య దేవుడెరుగును కనీసం నాసిరకం విద్యకు ఆదివాసీ బిడ్డలు నోచుకోవడం లేదని విమర్శించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నాయన్నారు. ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే అన్నారు. నాగారం గిరిజన సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో ని 29 పాఠశాలలు మూతపడడం తో ఆదివాసీ గిరిజన బిడ్డల బ్రతుకులకు తెరపడేలా చేసింది అధికారులే అన్నారు. ఉపాధ్యాయులు కావాలని అడిగితె ప్రజా ప్రతినిధి పైన కేసు పెట్టిన నియంత అన్నారు.నియంతలు ఎప్పుడు ప్రజలకు సేవ చేయలేరన్నారు. గిరిజన విద్యా ద్రోహిగా ఆదివాసీ సంఘాలు అభివర్ణించాయి. పాఠశాల పైన ఎటువంటి పర్యవేక్షణ లేదన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. పని సమయాల్లో చరవాణి తో కాలక్షేపం చేస్తున్నారని తెలియజేసారు. ములుగు వెలుగు యాప్ ని మళ్ళీ పునరుద్ధరించాలని కోరినారు. గిరిజన విద్య నాశనం అవుతున్నా జిల్లా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు కావాలని ఆదివాసీలు ధర్నాలు చేస్తూ ఉంటే మంత్రి మౌనం దేనికి సంకేతం అని నిలదీశారు. ఆదివాసీ బిడ్డల బ్రతుకులను బలి చేసిన ప్రాజెక్ట్ అధికారి, డిడి ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించాలన్నారు. సి ఆర్ టి నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలన్నారు. పతనం అవుతున్న ఏజెన్సీ విద్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఏజెన్సీ విద్య బలోపేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీ ఏ ను వేలమంది తో ముట్టడిస్తామని హెచ్చరించారు.జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలిపాక, ముత్తారం పాఠశాలలో ఉపాధ్యాయులు రాకపోవడంతో

# సందర్శించిన సిపియం బృందం




### సిపియం మండల కార్యదర్శి గ్యానం వాసు

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్: వెంకటాపురం మండల పరిధిలో కలిపాక, ముత్తారం గ్రామాలలో గత మూడు నాలుగు నెలల నుంచి గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడంతో పేద గిరిజన విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని సిపియం పార్టీ మండల కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం నాడు సిపియం బృందం ముత్తారం పాఠశాలను సందర్శించి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల కోసం ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్తున్నా రెండు పాఠశాలలో సుమారు యాభై మంది విద్యార్థుల భవిష్యత్ కోసం కనీసం ఉపాధ్యాయులను కూడా నియమించకపోవడం గిరిజన విద్యార్థుల పట్ల ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు ఈ సందర్భంగా సిపియం పార్టీ మండల కార్యదర్శి గ్యానం. వాసు మాట్లాడుతూ కలిపాక, ముత్తారం గ్రామంలో ఉన్న గిరిజన ప్రజలు అదేవిధంగా ఏస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అధికారులకు తెలియజేసిన గాని జాతీయ రహదారిపై రాస్తారోకో చేసిన గాని ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు పేద మధ్యతరగతి విద్యార్థులు ఆయా గ్రామాలలో ఉన్నటువంటి పంట పొలాలకు పొలాలకు, మరియు చెరువులు, కుంటలకు వెళ్లే పరిస్థితి నెలకొంది విద్యార్థులకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఆ పాఠశాలలో ఇప్పటికైనా ఉపాధ్యాయులను నియమించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి సిపియం పార్టీ ఆధ్వర్యంలో పె ఆందోళన పోరాటాలు చేస్తామనిఅన్నాడు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పరిషిక రాంబాబు , ఇరుప శీను గ్రామస్తులు బాడిస కన్నయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివి

### చెల్పూర్ లో పదవి విరమణ వేడుకలు నిర్వహించిన మాజీ ప్రజా ప్రతినిధులు

గణపురం రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: గత 22 సంవత్సరాలుగా గణపురం మండలంలో పంచాయతీ కార్యదర్శిగా వివిధ హోదాలో పనిచేసిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివని చెల్పూర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. సోమవారం పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, తాజా మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూధన్ రావు, నాయకులు చెన్నూరి మధుకర్, ముదురుకోళ్ల విద్యాసాగర్ దారకొండ నాగరాజు,కంచర్ల కుమార్, చెన్నూరి శంకర్, సిబ్బంది వేణు,రఘు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి నివారణ పై అవగాహన సదస్సు

శాయంపేట, డిసెంబర్ 30, ( సూర్య న్యూస్ ) : పరీక్షల సమయంలో ఒత్తిడి నివారణ పై అవగాహన సదస్సును సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కే కోటేష్ అధ్యక్షతన ప్రభుత్వ ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ కె ప్రహసిత్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలకు ముందు, పరీక్షల సమయంలో, పరీక్షల తర్వాత వచ్చే ఒత్తిడికి కారణాలు, వాటి నివారణ మార్గాలను తెలియజేశారు. ఆహారమే ఆరోగ్యాన్ని నిర్వహిస్తుంది కాబట్టి జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని,భావోద్వేగాలు అదుపులో ఉంచుకోవడానికి బ్రీతింగ్ టెక్నిక్స్ ఎక్సర్ సైజెస్ తెలియజేశారు.అనవసరపు ఆందోళన చెందకుండా సమయపాలన,ముఖ్యమైన ప్రశ్నలను నేర్చుకోవాలని స్పెల్లింగ్ మిస్టేక్స్ లేకుండా రాయాలని ప్రతి విషయంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని ప్రణాళికలు తయారు చేసుకొని పాటించాలని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఒత్తిడికి గురైనట్టు అనిపిస్తే 14416 నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు మల్లేశం, సీతారాం నాయక్, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదల పేర్లు ఆన్ లైన్‌లో గల్లంతు

### ఆందోళనలో నిరుపేదలు

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గ్రామాలలో ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న నిరు పేదల పేర్లు ఆల్ లైన్ లో చూపెట్టడం లేదు పంచాయతీ కార్యదర్శులు ఇంటింటి సర్వేలో భాగంగా కొంతమంది పేర్లు కనబడటం లేదు మళ్లీ ప్రభుత్వం ఎప్పుడు అవకాశం ఇస్తే అప్పుడు వచ్చి సర్వే నిర్వహిస్తామని సంబంధిత అధికారులు చెప్తున్నారు. అర్హులైన అసలైన నిరుపేదల పేర్లు ఆన్ లైన్ లో కనపడకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తా ఉన్నారు. మా పేర్లు ఎందుకు కనబడవు మేము కూడా దరఖాస్తు చేసుకున్నాము అని ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి తప్పులు జరగడానికి అధికారులు కారణమని ఆరోపిస్తున్నాం డబుల్ బెడ్ రూములు ఇల్లు లేని నిరుపేదలకు అందే విధంగా సర్వే నిర్వహిస్తుంది ప్రభుత్వం కానీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అసలైన లబ్ధిదారుల పేర్లు ఆన్ లైన్ లో కనబడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు తక్షణమే నిరుపేదల ఇండ్లను సర్వే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నీ డిమాండ్ చేస్తా ఉన్నాం అని ఆయన అన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా అసలైన నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. తక్షణమే ఎవరికైతే ఆన్ లైన్ లో పేర్లు లేవు వాళ్ల అందరి పేర్లు ఎక్కించి సర్వే నిర్వహించాలని అన్నారు లేకపోతే వాళ్ళందరినీ సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంగి రాజు జీడి రాజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు






## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు

చిట్యాల, డిసెంబర్ 30 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలాపూర్ శివారు రామచంద్రపురం అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం అంగన్వాడి చిట్యాల ఏరియా సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం సూపర్ వైజర్ జయప్రద మాట్లాడుతూ ముగ్గురు మినీ అంగన్వాడీ టీచర్స్ కు మెయిన్ టీచర్స్ గా, ముగ్గురు ఆయాలకు టీచర్స్ గా జిల్లా కలెక్టర్, డిడబ్ల్యూఓ కలిసి ఈ సంవత్సరం 6 గురు ఆయాలకు టీచర్స్ గా ప్రమోషన్స్ కల్పించినట్లు చెప్పారు. పది భవనాలకు కలర్లు వేయించినట్లు చెప్పారు. 4 అంగన్ వాడి కేంద్రాలకు టీవీలు ఇప్పించడం, ప్రీ స్కూల్ కార్యక్రమాలు బలో పేతం చేయడానికి మండలంలో మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మనస్థాపంతో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య



గీసుగొండ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) ఫైనాన్స్ లో తీసుకున్న బండికి సకాలంలో నెలవారీ ఈఎంఐ చెల్లించక మనస్థాపానికి గురై డిగ్రీ విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన గీసుగొండ మండలంలోని నంద నాయక్ తండా గ్రామంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నందనాయక్ తండా కు చెందిన బాదావత్ నరసింహ కొడుకు బాదావత్ విష్ణు వయసు 22 సంవత్సరాలు హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కాలేజ్ లో మొదటి సంవత్సరం చదువుతున్నాడు, విష్ణు గత కొద్ది నెలల క్రితం ఒక మోటార్ సైకిల్ తీసుకున్నాడు ఆ మోటార్ సైకిల్ ఎక్కడిది అని అడిగితే హైదరాబాదులో జాబ్ చేస్తున్నానని, ఫైనాన్స్ లో బండి తీసుకున్నాను అని చెప్పాడు.జూన్ నెలలో హైదరాబాదులో తన పల్సర్ బండితో తన కొడుకు యాక్సిడెంట్ చేసినాడని తెలిసింది,క్రిస్మస్ పండుగ సందర్భంగా నందానాయక్ తండా లోని తన ఇంటికి వచ్చి 26 వ తేదీన కాలేజీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళినాడు. 30వ తేదీన ఉదయం తొమ్మిది గంటల సమయంలో బాదావత్ నరసింహ అతని భార్య వ్యవసాయ భావి వద్దకు వెళ్లి చూడగా బావి వద్ద విష్ణు మోటార్ సైకిల్, చెప్పులు,మొబైల్ భావి వద్ద ఉన్నాయి. వారికి అనుమానం వచ్చి కొడుకు బావిలో పడి చనిపోయి ఉంటాడని వెంటనే వంద నెంబర్ కి ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి నరసింహా కొడుకు విష్ణుని బయటకు తీశారు.బండి ఫైనాన్స్, హైదరాబాదులో యాక్సిడెంట్ అయిన విషయంలో మనస్థాపం చెంది బావిలో పడి చనిపోయి ఉంటాడని బాదావత్ నరసింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

## మౌలిక వసతులు లేని టోల్ గేట్ వసూళ్లను నిలిపివేయాలి: జక్కు శ్రావణ్



కాటారం ,డిసెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం మేడి పల్లి (బస్వాపూర్) వద్ద మౌలిక వసతులు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఏర్పాటుచేసిన టోల్ ప్లాజా వసూళ్లను తక్షణమే నిలుపుదల చేయాలని కాటారం చెందిన బిఆర్ఎస్ నాయకుడు జక్కు శ్రావణ్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే ప్రజావాణిలో టోల్గేట్ వసూళ్లను తక్షణమే నిలుపుదల చేయాలని ఫిర్యాదు చేశారు. కాటారం భూపాలపల్లి నేషనల్ హైవే 353 సి మేడిపల్లి లో ఏర్పాటు చేసిన టోల్గేట్ వద్ద మౌలిక వసతులు కల్పించకుండా వాహనదారుల నుండి టోల్ వసూలు చేస్తున్నారని, టోల్ చెల్లించే వాహనదారునికి అత్యవసరంగా ఉపయోగపడే మరుగుదొడ్లు, మంచినీరు, విశ్రాంతికి అవసరమయ్యే పార్కింగ్ స్థలం, ఫుడ్ కోర్ట్, అత్యవసర సమయంలో ఉపయోగపడే నేషనల్ హైవే సేఫ్టీ అథారిటీ వెహికల్ ను ఏర్పాటు చేయకుండానే, కాంట్రాక్టర్ కనీస ప్రమాణాలు పాటించకుండా టోల్ గేట్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తక్కువ వెడల్పుతో నిర్మించిన టోల్గేట్ నుండి భారీ వెడల్పాటి వాహనాలు వెళ్ళుటకు ఇబ్బంది అవుతున్నదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడరు. కాలేశ్వరం నుండి హన్మకొండ వరకు నేషనల్ హైవే రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ గుంతలు, రోడ్లపై భారీ వాహనాలు వెళ్లిన గాడాలు ఎడ్ల బండి గాడాల వలె ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ప్రమాదాలకు గురై చనిపోతున్నారని వెంటనే కలెక్టర్ స్పందించి టోల్ ప్లాజా వసుళ్ల ను నిలుపుదల చేయాలని ఫిర్యాదుల పేర్కొన్నారు. విషయంపై గతంలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నెలలు గడిచిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నేషనల్ హైవే అధికారులు పట్టించుకోకపోవడం లేదని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డుకు మరమ్మతులు చేయించాలని జక్కు శ్రావణ్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్30,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో బండ కొమురమ్మ అలాగే మారపాక కొమరయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈసందర్భంగా సోమవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఇరువురి బాధిత కుటుంబ సభ్యులకు 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు , ఉపాధ్యక్షులు గుండె యాదగిరి,మాజీ సర్పంచ్ మార్క శ్రీనివాస్ , మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, గౌడ సంఘ అధ్యక్షుడు బొంగోని యాదగిరి గౌడ్ , పులిగిల్ల రాజు , మేకల రాజయ్య ,మారపాక శ్రీనివాస్ , మారపాక యాకస్వామి ,బర్మా రాజు ,తాటికొండ సంపత్ ,బలిజ రాజు, పాలకుర్తి నాగరాజు, తాడూరు సునీల్,పులి రవి,దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య



గణపురం రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గణపురం మండల అధ్యక్షుడు చిలువేరి ఉదయాకర్, సీనియర్ నాయకులు దూడపాక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తో పాటు పోస్టర్లను రిలిజ్ చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ దృఢంగా నిలబడుతూ వస్తుందని. దీనికి మలి దశ దండోరా ఉద్యమానికి దృడంగా ప్రజల్లో నిలబెట్టడానికి మేడి పాపన్న నాయకత్వంలో జాతి కోసం నిరంతరం పనిచేసే పట్టుదలే ప్రధాన కారణమని. పాపన్న నాయకత్వంలో దేశ రాజధాని ఢిల్లీలో మనువాద బిజెపి ప్రభుత్వంపై దండోరా మోగించడానికి సిద్ధం కావాలని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన ప్రదర్శనలు చేపట్టాలన్నారు. జనవరి 19న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జనను 58 ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల రాజేందర్ మహిళా నాయకురాలు ఇంజపెల్లి సమ్మక్క ఎలుక పెల్లి రమేష్ నాగరాణి వెంకటేష్ నిమ్మల రాజసమ్మయ్య మోరే రాజు వెన్నెల శ్రీకాంత్ ఎలికేటి సాంబయ్య పసుల భద్రయ్య మేదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉర్సు శివారు ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడి పేద ప్రజలకు పంపిణీ చేయాలి

వరంగల్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: ఉర్సు శివారు ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడి పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కి సిపిఐ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఎలేందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు 355 గల ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు కబ్జా చేశారని సర్వేనెంబర్ తోపాటు చుట్టుపక్కల ప్రభుత్వ భూమిని సర్వే చేసి పేద ప్రజలకు పంచాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి 355 చుట్టుపక్కల సర్వే నెంబర్లు లో ప్రభుత్వ భూమి ఉందని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములకు చుట్టూ కంచె నిర్మించి ప్రభుత్వ భూములలో బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంద నవీన్, పోలెపాక మల్లేశం, ఎనగందుల నరేందర్, వేల్పుకొండ నర్సింగరావు, తౌటం నరసింహ,గాజుల సునీత, వహీదా శారదా తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను

## పరిష్కరించేందుకు కృషి చేస్తా

### నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి ఎన్నిక



తాడ్వాయి డిసెంబర్ 30మేజర్ న్యూస్ సూర్య: జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమా వేశంలో జర్నలిస్టులు అం దరు కలిసి ఏకగ్రీవంగా తా డ్వాయి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా శ్రీకాంత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డు,జర్నలిస్టులకు ఇంటి స్థలాలు,ఇండ్లు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు.కోకిల సారయ్య,బండారి లక్ష్మయ్య, కోట రమేష్, సమ్మయ్య చింతల దేవేందర్, సంపత్,ఠాగూర్ ప్రతాప్ సింగ్, వినాయకరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



హసన్పర్తి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం 1974- 75 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. చిన్నటి మిత్రులు ఒకచోట కలుసుకొని అలా ఈ భళాయి నిర్వహించి ఒకరికి ఒకరు ఆ లింగణం చేసుకొని కుటుంబ యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. వీరి స్వర్ణోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులకు పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. పాఠశాలలో కలియ తిరుగుతూ.. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను ఇప్పటివరకు గుర్తుంచుకొని సన్మానించడం స్వర్ణోత్సవ వేడుకలను జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. అనంతరం తమకు మార్గదర్శనం చేసిన గురువులైన ప్రధానోపాధ్యాయుడు సముద్రాల రామ్ నర్సింహ చార్యులు, కే. నరసింహారెడ్డి, చిదురాల రుద్రయ్య, ఈ వెంకటేశ్వర్లు, పి. కృష్ణయ్య లను శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆత్మీయ కలయిక మా జీవితంలో తీపి గుర్తుగా గుర్తుండిపోతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. డాక్టర్ రాజ్ మహమ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుధాకర్ స్వామి, వేల్పుల నారాయణ, సమ్మయ్య, నాగేందర్, సుదర్శన్, యుగంధర్, పాపయ్య, రాజయ్య, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు నిర్భయంగా స్టేషన్కు రావాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్:పోలీసుల సేవలు పొందేందుకు ప్రజలు నిర్భయంగా పోలీస్స్టేషన్లకు వెళ్లాలని, ఎలాంటి పైరవీలు లేకుండా పౌర సేవలు అందిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కిరణ్ ఖరే తన కార్యాలయంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వెంటనే సంబంధిత స్టేషన్ సీఐ, ఎస్ఐలతో ఫోన్లో మాట్లాడి బాధితుల సమస్యలు పరిష్కరించాలని,బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అప్పగింత




మహాదేవపూర్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన ఎండి.ఇంతియాజ్ ఖాన్ తనకు చెందిన వన్ ప్లస్ కంపెనీ మొబైల్ ఫోన్ ,పెద్దంపేట గ్రామానికి చెందిన జనగాం.ప్రవీణ్ కు చెందిన రియల్ మీ కంపెనీ సి-55 మోడల్ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి సోమవారం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో బాధితులకు అప్పగించారు.మొబైల్ ఫోన్లను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ నాగేంద్ర ప్రసాద్ ను ఎస్సై అభినందించారు.



## విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు

# సోషల్ టాలెంట్ టెస్ట్

జఫర్ గడ్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులలో నిగూఢమై ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్ లు ఎంత గానో ఉపయోగపడుతాయని జఫర్ గడ్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పద్మ పేర్కొన్నారు.జఫర్ గడ్ ఉన్నతపాఠశాలలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను మండ లంలో ని ఉన్నతపాఠశాలలకు చెందిన 10వ.తరగతి విద్యార్థులకు సోమ వారం నిర్వహించారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 21 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ ఎం పద్మ మాట్లాడుచూ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదువాలని ఆమె సూచించారు.ఉప్పుగల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయితేజ,శ్రవణ్ కుమార్ మొదటి,రెండవ స్థాయిలను, తమ్మడపల్లి-జి ఉన్నతపాఠశాల విద్యార్థి పులిగిల్ల రాంచరణ్ మూడవ స్థాయిలో నిలిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలకు చెందిన సోషల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏసీపీ

## కమలాపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ



కమలాపూర్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ స్టేషన్ ను కాజీపేట ఏసీపీ తిరుమల్ సోమవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను చూసి స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం కమలాపూర్ మండల పరిధిలో నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామాలలో జరిగే పంచాయితీలలో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని కాజీపేట ఏసీపీ తిరుమల్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. సీఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



గణపురం,డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుడదని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ లకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు న్యూ ఇయర్ సందర్భంగా 'డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగంప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# స్టేషన్ ఘనపూర్‌లో ఘనంగా పెన్షనర్స్ డే

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్30,మేజర్ న్యూస్(సూర్య): జన గామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నిలయన్స్ క్లబ్ భవనంలోతెలంగాణ ఆల్ పెన్షన ర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ స్టేషన్ఘన్పూర్ ఏటివో శాఖ పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు.సోమవారం స్టేషన్ ఘనపూర్ శాఖ అధ్యక్షుడు మహ్మద్ దస్తగిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి వేణు, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ జి.రాజేం ద్రకుమార్, ఎస్ బి ఐ స్టేషన్ ఘనపూర్ మేనేజర్ టి.శేఖర్, జిల్లా అధ్యక్షుడు ఏ. రామస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, జిల్లా కోశాధికారి ఏ. సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.






ముందుగా వారు నకారా చిత్రపటానికి పూల మాల వేసి నివాలుళ్ళు ర్పించారు. అనం తరం వారు వారు మాట్లాడుతూ డిఎస్ నకారా కృషి ఫలి తంగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వైవి చంద్రచుడ్ తీర్పు ఫలితంగా ఈరోజు ప్రభుత్వ పెన్షనర్లు ప్రతినెల పెన్షన్లు పొం దుతూ గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని కొనియా డినారు. వారికి ఏమైనా సమస్యలుంటే ప్రభుత్వం పరిష్కరిం చాలని వారు కోరారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పెన్షనర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోతి బిక్షపతి, కోశాధికారి ముత్తడి రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు వి. గోపాల్ , ఐ మల్లేశం , కృష్ణమూర్తి, సరసిజా తదితలు పాల్గోన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండా ను జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ స్వామి ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ ఐదాని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయి లను విడుదల చేయాలి, నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారు డిమాండ్ . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కాలేజ్ కమిటీ సభ్యులు రామ్ చరణ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

పర్వతగిరి ( డిసెంబర్ 30) సూర్య న్యూస్: సంతోషాల ప్రశాంతమైన వాతావరణ ంలో నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు అని పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31,( నేటి రాత్రి )నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్కోఫ్ర్స్, క్రైమ్, షీ టీమ్స్తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్క ృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని.

అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ సూచించారు.

## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా విద్యాశాఖ,సోషల్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ లో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిం చారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు హాజరు కాగా ఈ టాలెంట్ లో దాదాపు పది పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం లో మొదటి స్థానంలో సిహెచ్ స్నేహ, జడ్.పి.హెచ్.ఎస్ పెనుగొండ, ద్వితీయ స్థానంలో కే.తేజస్విని జడ్.పి.హెచ్.ఎస్ కల్వల, తెలుగు మీడియంలో కే. భార్గవి జెడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పల్లి,ద్వితీయ స్థానం కే.సంతోష్ జడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పల్లి విద్యార్థులు కైవసం చేసుకున్నారు.సోషల్ సబ్జెక్టులో సామాజిక, సాంఘిక నేటి రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పించుకోవాలని స్థానిక పాఠశాల హెచ్ఎం రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ ఫోరం కన్వీనర్ దేశబోయిన వెంకన్న,పాఠశాల ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య,సోషల్ ఉపాధ్యా యులు కొలిశెట్టి భాస్కర్, సప్పిడి రవికుమార్,పి. శ్రీవిద్య,పూర్ణచందర్, లింగయ్య పాల్గొన్నారు.

## శతజయంతి ఉత్సవాలలో పాల్గొన్న మండలసిపిఐ నాయకులు



నెల్లికుదురు డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) భూమికోసం భుక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగాపేదలకు లక్షల ఎకరాలను పంచిపెట్టిన ఘనతభారత కమ్యూనిస్టు పార్టీదేనని సిపిఐ మండల కార్యదర్శి బైసస్వామి అన్నారు.సోమవారంభారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శత జయంతి ఉత్సవాల సందర్భంగా నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని నాయకులుఅధిక సంఖ్యలో బయలుదేరారు. బహిరంగ సభనుఉద్దేశించిబైసస్వామిమాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లోఉద్భవించి,నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని100సంవత్సరాలలో అడుగుపెడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోసిపిఐ సహాయ కార్యదర్శి తూటి వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న గౌడ్,శ్రీరామ్, వెంకటేశ్వర్లు,రఫీ,పద్మ,గంట నాగన్న,ఇత్తారి,తదితరులుఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి





### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య):ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలాని అదనపు కలెక్టర్(రెవెన్యూ)కె.వీరబ్రహ్మచారి అన్నారు.సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాల్లో జారీ చేశారు.ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు మండలం, మదనతుర్తి గ్రామానికి చెందిన బి.రజిని కుమార్, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడను అని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాల్సిందిగా దరఖాస్తు చేశారు.మహబూబాబాద్ పట్టణంకు చెందిన గాండ్ల ముత్తయ్య, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.ఇనుగుర్తి మండలం , చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దేవి, తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు.మహబూబాబాద్ మండలం, రెడ్యాల గ్రామం కు చెందిన సిహెచ్ లింగం, ఉషాన్, లు గ్రామ పరిధిలో ఉన్న రైస్ మిల్లుల వ్యర్థాల వలన తమ వ్యవసాయ భూములలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉందని చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు.ఇలా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా (104) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఇఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, సర్ నమస్తే డిహెచ్ఓ మరియన్న, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలి



### టి పి టి ఎఫ్ జిల్లాకార్యదర్శి సంఘ శ్రీనివాస్ పలురకాల డిమాండ్లతో ఎంపీడీవో బాలరాజుకి వినతిపత్రం అందజేత

నెల్లికుదురు డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలోవిధులు నిర్వహించిన ఉపాధ్యాయులకువెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పైకేజీబీవీలకు పంపవద్దని పలురకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిటి పిటిఎఫ్ మండల శాఖఅందజేశారు.అనంతరంజిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తోకలిసిమండలశాఖఅధ్యక్షులు వై యాకయ్య మాట్లాడుతూ ఇంటింటి కుటుంబ సమగ్రసర్వేపూర్తయి నెల కావస్తున్న ఇంతవరకు సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు,ఉద్యోగులకురెమ్యూనిరేషన్ చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు.గత 18 సంవత్సరాలుగా ఎస్ఎస్ఎఉద్యోగులు అత్యంత ఒత్తిడితోఅది తక్కువ వేతనాలతోపనిచేస్తున్నారని వారి ఉద్యోగాలనురెగ్యులర్ చేసిగురుకుల ఉపాధ్యాయులతోసమాన వేతనం అందివ్వాలని అన్నారు.

# జై కిసాన్ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి




కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రంలోని జై కిసాన్ రైతు పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం రైతు సంఘం కార్యాలయంలో కేస ముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..ఈ ప్రాంతంలో అనేకమంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, కొందరు రైతులు కలిసి సంఘాలుగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పదంలో నడపడం చాలా గొప్ప విషయమని అన్నారు. మన రైతులకు అందుబాటులో దేశ ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ మార్కెట్ మన కేసముద్రం ప్రాంతంలో ఉన్నదని,అట్టి మార్కెట్ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,రైతు సంఘం నాయకులు,ట్రేడర్లు సమన్వయంతో పనిచేసి రైతును అభివృద్ధి పథంలో పయనించేలా చేయాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. అలాగే రైతులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సద్వినియోగం చేసుకొని, తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులను కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిని ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూల భూలోక రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వంగాల కొమ్మల రెడ్డి , కోశాధికారి కొమ్మాల జహిందర్ రెడ్డి,సంఘం బాధ్యులు మార్తినేని పాపారావు, కొమ్మాల జహిందర్ రెడ్డి, ఆకుల సుధాకర్, కాంతల వెంకట్ రెడ్డి, బొబ్బల మహేందర్ రెడ్డి, బొడ్డు బిక్షం, చెన్నూరి అమరేందర్ రెడ్డి, వేం వీరారెడ్డి ,ఎడవెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ




## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

కురవి ,డిసెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య ):విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ ఎఫ్ ఐ అని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లా డుతూవిద్యార్థి స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో.. 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడిన ఎస్ ఎఫ్ ఐ 55 సంవత్సరాలు విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.పోరాటంలో విద్యార్థి నాయకులని కోల్పోయిన నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులను లెక్కచేయకుండా మతోన్మాద దాడులను ఎస్ ఎఫ్ ఐ తిప్పి కొడుతుందన్నారు. శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన నిలబడుతుందన్నారు. అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం ఎస్ ఎఫ్ ఐ నిరంతర పోరాటం చేస్తుందని ఉద్ఘాటించారు.దేహాలు ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో ,ఎస్ఎఫ్ఐ ముందుకుసాగుతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తున్న అతిపెద్ద విద్యార్థి సంఘంఎస్ ఎఫ్ ఐఅన్నారు.నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపరిష్కరించడంలోవిఫలమైందన్నారు.కార్యక్రమంలో మనోజ్,వరుణ్,పూజేష్,స్వప్న,అక్షిత,హరిణి, అనూష, సరిత కార్తీక్, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగియుండాలి

## డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్



హసన్‌పర్తి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య). కులాలకతీంగా భారత రాజ్యాంగం ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపోందించుకోవాలని,ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు దారుడికి ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి ఆంక్షలు లేకుండా మంజూరి చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ కోరారు.సోమవారం మడిపల్లి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫజీల్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ.. దళితులు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు.గ్రామంలో బాల కార్మికులు, వెట్టి చాకిరి ఉందాఅని, దళిత వాడలలో కరెంటు, మంచినీటి, డ్రైనేజి సమస్య ఉన్నదా అని అదే విధంగా జోగిని, భానమతి గురించి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కొసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి పథకాలను అందిస్తామని అన్నారు. దళిత వాడలో మంచి నీటి సమస్య, ప్రమాద కర ఇనుప కరెంట్ పోల్ సమస్యపై విద్యుత్ అధికారులతో మరియు మండల యంపివో గారికి ఫోన్ లో సమస్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో భూమి సమస్యలు సాదాబైనామా సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చిన వాటిని క్షేత్ర స్థాయిలో పరిక్షించి పరిష్కార మార్గం చూపుతామన్నారు.దళితులను ఇతర కులాల వారు సమానంగా చూడాలని కులవివక్షత చూపుతే చట్ట రీత్యా నేరమన్నారు.మనషులందరూ సమానమేనని ఆ దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలోఆర్ ఐ ఫజిల్ , గ్రామ మాజీ సర్పంచులు కాందారి బాగ్యలక్ష్మి కృష్ణ మూర్తి,చిర్ర సుమలత విజయ్ కుమార్, దళిత వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,ఉప సర్పంచ్ బుర్ర రంజీత్, వార్డ్ సభ్యులు చిట్యాల బాలరాజు, బాల చందర్, రాజు, కిరణ్,పరుశరాములు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో జర్నలిస్టు నూతన అధ్యక్షుడిగా కె .రామచందర్



హనుమకొండ, డిసెంబర్ 30 , మేజర్ న్యూస్ సూర్య,ఉమ్మడి వరంగల్ జిల్లా వీడియో జర్నలిస్టుల అధ్యక్షుడిగా కె.రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా సుంచు రామరాజు, కోశాధికారిగాచోటాల సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కె. రాంచందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వీడియో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, తన నియామకానికి సహకరించిన టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆర్ లెనిన్ లకు, రాష్ట్ర జిల్లా బాధ్యులు సహచర వీడియో జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన





తరిగొప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నర్మేట సీఐ అబ్బాయ్య అన్నారు సోమవారం రోజున మండలంలోని సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్ ఇనిస్టా స్నాప్ చాట్ వంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారము ఫోటోలు ఒకరికి ఒకరు పంచుకోవడంలో జాగ్రత్తలు వహించాలని వారు సూచించారు అపరిచితుల నుంచి ఏదైనా స్కాంప్ కాల్ వస్తే లిఫ్ట్ చేయకూడదని లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతారని వారు తెలిపారు సైబర్ నేరం జరిగిన వెంటనే కంగారు పడకుండా 100 లేదా 1930 సమాచారాన్ని వెంటనే అందించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీదేవి పోలీసు అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**- నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**- మైనర్ బాలురకు తల్లితండ్రులు వాహనాలు ఇవ్వకండి**

**కమలాపూర్ సిఐ హరికృష్ణ**



కమలాపూర్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల ప్రజలకు సీఐ హరికృష్ణ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను యువకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలురకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని 31న రాత్రి వేళ సమయంలో అతి వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి పోలీసులకు తల్లితండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యువకులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రాత్రి వేళలో బయట సమయాన్ని గడపకుండా తల్లి తండ్రులతోనే న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలన్నారు. 31న యువకులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో డీజే లకు ఎటువంటి అనుమతులు లేవని చట్టాన్ని అతిక్రమిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

# విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన



హనుమకొండ, డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య,హన్మకొండ రాంనగర్ లోని షైన్ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి పర్యవేక్షణలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ కొనసాగించారు.మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు మాక్ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి 4 పార్టీల నుండి 12మంది బాలురు,12 మంది బాలికలు అభ్యర్థులగా నామినేషన్ వేయగా, పోటీలో నిలిచిన 24 మందికి గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల లో ఉన్న సుమారు 650 విద్యార్థులంతా ఓటు వేశారు. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల అధినేత కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఎలా అమర్చుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించి ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వినూత్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విద్యా సంస్థల అధినేత కుమార్ యాదవ్, రాంనగర్ షైన్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్టాండ్ నిర్మాణ పనులను మరిచిన ప్రభుత్వం



**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి కి అమెడ దూరం**

**జిల్లా నాయకులకు మాటలు తప్ప చేతలు ఉండవు**

**చారిత్రక వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులే నిదార్శనం**

**వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులపై గంట రవికుమార్ ఆధ్వర్యంలో ధర్నా**



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకులు మాటలకు తప్ప అభివృద్ధి పనులకు ఆమెడ దూరం ఉంటారని వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. సోమవారం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులపై రవికుమార్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే,మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు.చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం పేరుతో సోమవారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో మహా ధర్నా చేపట్టారు.రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో నమూనా బస్టాండ్ అంటూ మాయమాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా,పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్,స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతి దారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదల భూముల్ని కబ్జా చేయడంలో సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని,ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు.ఓరుగల్లు సమగ్రాభివృద్ధి,అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ అవినీతి పాలన బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి నగరానికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ పనులు చేపడితే ఎలా ఉంటుందో వరంగల్ రైల్వే స్టేషన్ చూస్తే అర్థమవుతుందన్నారు. వరంగల్‌కు బస్టాండ్ లేక సరైన బస్సులు రాక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,కుసుమ సతీష్ బాబు,రత్నం సతీష్ షా, గురుమూర్తి శివ,వన్నాల వెంకటరమణ,ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ రాణా ప్రతాప్ రెడ్డి,సముద్రాల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు పెనుగొండ హైస్కూల్ విద్యార్థి ఎంపిక

### హెచ్ఎం,ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయస్థాయి రగ్బీ పోటీలకు మండలంలోని పెనుగొండ హైస్కూల్ విద్యార్థి గణేష్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం,మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ... పాఠశాలలో 7వ,తరగతి చదువుతున్న విద్యార్థి ఎ. గణేష్ ఈ నెల 31వ తేదీ నుండి పాట్నాలో జరిగే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రగ్బీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.విద్యార్థి ఎంపికకు ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విజయచందర్ ను, విద్యార్థి గణేష్ ను పాఠశాల హెచ్ఎం,ఎంఈఓ కాలేరు యాదగిరి, పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు గురు నాధరావు,హుస్సేన్, భీముడు,సత్యం, వెంకటగిరి,శ్రీనివాసరావు, మల్లేశం, భాస్కర్, రవికుమార్, భాగ్యలక్ష్మి, వీరేందర్, కిషన్ అభినందించారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

### - యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు






మరిపెడ,డిసెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలో యుఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన యు ఎస్ ఎఫ్ ఐ నాయకత్వం యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ లు 8 వేలపై కోట్లు విడుదల చేయాలని సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కస్తూర్బా గాంధీ విద్యార్థులు విద్య దూరం కాకుండా ప్రభుత్వం విచారణ జరిపి విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా ఏర్పాటు చేయాలని సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతం చేసి గర్ల్స్ కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మోడల్ పాఠశాల,ఠాగూర్ కళాశాల బస్టాండ్ సెంటర్ కు వచ్చేటువంటి ఆడపిల్లలను ఆకతాయిలు ర్యాగింగ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఆకతాయిల వల్ల విద్యార్థులు విద్యకు దూరమయ్యేటువంటి అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు అక్షితు చరణ్ మణికుమార్ మణికృష్ణ ఫర్హాన్ దివ్య అఖిల జోష్ణ శృతి తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి




### మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

### డిఎంజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్

### 'డిజిటల్'కు సంతకాలు చేసి మద్దతు ప్రకటించిన వివిధ పక్షాలు

నెల్లికుదురు డిసెంబర్ 30మేజర్ న్యూస్ (సూర్య)సామాన్యులకు స్వరంగా పనిచేస్తున్న డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు. డి ఎం జే యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 నుండి జనవరి 5 వరకు తలపెట్టిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వివిధ పక్షాలతో 'సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారంమండల కేంద్రంలోప్రారంభింషచారు.అధికారులు,రాజకీయ, ప్రజాసంఘాలు నాయకులు డిజిటల్ మీడియాకు మద్దతుగా సంతకాలు చేసి మాట్లాడుతూ.. సామాన్యుల గొంతుకగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో డిజిటల్ మీడియా ముందుంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బొడ్డు అశోక్ మాట్లాడుతూ.. గతంలో ప్రధాన మీడియా,పత్రికల్లో పనిచేసిన వారు ప్రస్తుతం డిజిటల్ మీడియా జర్నలిస్టులు డిజిటల్ మీడియాలోకి వచ్చి స్వతంత్ర జర్నలిస్టులు గా పని చేస్తూ సమాజ అభివృద్ధికి తమవంతుగా తోడ్పాటును అందిస్తున్నారని,డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రోజురోజుకి జర్నలిస్టుల పై దాడులు జరుగుతున్నాయని, మీడియా కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఆయా పక్షాలు మద్దతు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

**మద్దతు ప్రకటించిన 9 రాజకీయ,ప్రజా పక్షాలు..**

మద్దతు తెలిపిన వారిలో సిపిఐ, సిపిఎం,బిజెపి,బిజెవైఎం,కిసాన్ కాంగ్రెస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,సిఐటియు జాతీయ మాల మహామద్దతు తెలిపిన వారిలో సిపిఐ, సిపిఎం,బిజెపి,బిజెవైఎం,కిసాన్ కాంగ్రెస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,సిఐటియు జాతీయ మాల మహానాడు,గీత పనివారాల సంఘం మద్దతు ప్రకటించగా సీనియర్ జర్నలిస్ట్ గొల్లపల్లి విజయబాబు,డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు పోరండ్ల లక్ష్మయ్య,చదల యాకాంతం, ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి



గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ చైర్మన్ చలపతి వెన్నమనేని

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య)స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ చైర్మన్ చలపతి వెన్నమనేని ఆధ్వర్యంలో పాఠశాలకు సుమారు లక్ష 30 వేల విలువగల డిజిటల్ ప్రొజెక్టర్ను యాజమాన్యా నికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల లో చదువుకునే అందరూ బీదవారైనందున వారికి కార్పొరేట్ స్టైల్ దృశ్య శ్రవణ మరియు డిజిటల్ టెక్నాలజీ తో విద్యను అందించడంలో భాగంగా ఈ ప్రొజెక్టర్ను అందించడం జరిగింది అన్నారు దీనికి స్ఫూర్తి ఆచార్య చంద్రకాంతయ్య శ్రేష్ఠి విలువలతో కూడిన విద్యా మరియు వైద్యం స్వతంత్రానికి పూర్వమే అందించిన వారు ప్రపంచానికే ఒక ఆదర్శమని అందులో భాగంగా మా ఆర్గనైజేషన్ తరపున మేము ఈ పాఠశాల విద్యార్థులకు అందించడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భూజేందర్ రెడ్డి,లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్,గండ్ర రమణ (జనరల్ సెక్రెటరీ),అనిల్ హర్షణపెల్లి (గేట్స్ అమెరికా మెంబర్ ),సుకన్య క్రియేటివ్ రోబోటిక్ వరంగల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

### -అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు
### -సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 అమలు
### అన్ని మండలా ల్లో పోలీసుల గస్తి
### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య )నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లాలో ని ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. క్షేత్రస్థాయిలో డ్రక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంద న్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవన్నారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధమని తెలిపారు.ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించ రాద న్నారు.గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదని,డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగ రాదన్నారు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. డిసెంబర్ 31వ తేదీన రాత్రి మండల పరిధిలోని అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుందన్నారు.ప్రత్యేక హెచ్చరిక మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.

# విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి







గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ చైర్మన్ చలపతి వెన్నమనేని

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య)స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ చైర్మన్ చలపతి వెన్నమనేని ఆధ్వర్యంలో పాఠశాలకు సుమారు లక్ష 30 వేల విలువగల డిజిటల్ ప్రొజెక్టర్ను యాజమాన్యా నికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల లో చదువుకునే అందరూ బీదవారైనందున వారికి కార్పొరేట్ స్టైల్ దృశ్య శ్రవణ మరియు డిజిటల్ టెక్నాలజీ తో విద్యను అందించడంలో భాగంగా ఈ ప్రొజెక్టర్ను అందించడం జరిగింది అన్నారు దీనికి స్ఫూర్తి ఆచార్య చంద్రకాంతయ్య శ్రేష్ఠి విలువలతో కూడిన విద్యా మరియు వైద్యం స్వతంత్రానికి పూర్వమే అందించిన వారు ప్రపంచానికే ఒక ఆదర్శమని అందులో భాగంగా మా ఆర్గనైజేషన్ తరపున మేము ఈ పాఠశాల విద్యార్థులకు అందించడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భూజేందర్ రెడ్డి,లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్,గంద్ర రమణ (జనరల్ సెక్రెటరీ),అనిల్ హర్షణపెల్లి (గేట్స్ అమెరికా మెంబర్ ),సుకన్య క్రియేటివ్ రోబోటిక్ వరంగల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

### బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత బీఆరెస్ కు లేదు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్దికోసమే బీసీల పాట

### దేశవ్యాప్త కులగణనతోనే బీసీలకు హక్కులు

### శంతన్ రామరాజు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య):బీసీల అభివృద్ధి అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. సోమవారంనాడు శనిగపురంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శంతన్ రామరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ల తమ పాలనలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిన బి ఆర్ ఎస్ ఇయ్యాల బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్దికోసమే కల్వకుంట్ల కవిత బీసీల పాట పాడుతున్నారని ఎద్దేవాచేశారు. సమైక్య రాష్ట్రంలో ఉన్న రిజర్వేషన్లను కుదించి స్థానిక సంస్థల్లో బీసీల అధికారాన్ని నామమాత్రం చేసిన పాపం బిఅరెస్ దే నని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ కులగణన ద్వారా బీసీ హక్కులకు జీవం పోసిన ఘనత రేవంత్ సర్కారుదే అని కితాబిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరుశాతం బీసీల రిజర్వేషన్లు పెంచే ప్రక్రియకు రాష్ట్రప్రభుత్వం ఎప్పుడో శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీల వద్ద సమాధానం లేక మతితప్పి మాట్లాడుతున్నారని ఆగ్రహం వెళ్లగక్కారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కల్పించాల్సిన భాధ్యత కేంద్రప్రభుత్వానిదే అన్నారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా దేశ, రాష్ట్ర ఆర్థిక రంగానికి ఆర్థిక వెన్నెముకగా ఉన్న బీసీలు తమ హక్కులకోసం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలపై కపటప్రేమ వొలకబోస్తున్న ఆయాపార్టీలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో బీసీలను అధ్యక్షులుగా ప్రకటించే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చేది బీసీల పాలనా యుగమే అని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఆకుల మల్లిఖార్జున్, గంద్రాతి మల్లేష్, బుర్రి రవి, దాసరి నరేష్, పద్మం గోపాల్, శ్రీసాయి పిట్టల తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరునున్న నారాయణ పురం రైతుల ఆకాంక్ష





అడవి అనే పదాన్ని తొలగింపు

ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రత్యేక చొరవ

భూభారతితో నారాయణ పురం రైతుల సమస్యకి పరిష్కారం

కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని నారాయణ పురం రైతుల కోరిక తీరనుంది.త్వరలో రైతులు పట్టాదారు గా మారనున్నారు. వివరాలలోకి వెళితే.. నారాయణపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 2021 సంవత్సరంలో ఎంజాయ్ మెంట్ నివేదిక సర్వే వివరాలు ఉండగా, మే 2022 సంవత్సరంలో ధరణిలో నారాయణపురం రెవెన్యూ గ్రామం చేర్చినప్పుడు రైతు పేరు అడవి, తండ్రి పేరు సైతం అడవిగా పేర్కొంటూ సుమారు 298 మంది రైతులకు సంబంధించిన 1398 ఎకరాల భూమిని ధరణిలో తప్పుగా చేర్చారు.2024 జూలైలో సచివాలయం వద్ద రైతులు ఆందోళన చేయగా రెవెన్యూ మంత్రి సీసీఎల్ఏ కమిషనర్, రెవెన్యూ సెక్రెటరిని పిలిచి రైతు పేరు అడవి అని ఉన్న ఖాతాలను తొలగించడానికి జీవో ఎంఎస్ నెంబర్ 94 ను విడుదల చేయగా, ఇటీవల అసెంబ్లీలో భూభారతి బిల్లు ప్రవేశపెడుతుండగా ఉదాహరణకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో ఇబ్బందులు ఎదుర్కొం టున్న నారాయణపురం భూ సమస్యను పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ సైతం బాధిత రైతులకు హామీ ఇచ్చి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళి నాయక్ నారాయణ పురం రైతుల సమస్య పై ప్రత్యేక చొరవ చూపి అసెంబ్లీ దృష్టి కి తీసుకెళ్లారు. దీంతో అధికారులు నారాయణ పురం రైతుల పట్ట పుస్తకాల్లో ఉన్న అడవి అనే పదాన్ని తొలి గించారు.ఫలితంగా మళ్ళీ సర్వే చేసి అర్హులైన రైతులకు నూతనంగా పట్టాలు అందనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన రైతులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎంఆర్ఓ ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందం, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మండల తహసీల్దార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### సీఐ రంజిత్ రావు



శాయంపేట, డిసెంబర్ 30, (సూర్య న్యూస్): డిసెంబర్ 31 వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లోని తన ఛాంబర్ లో సోమవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిపుల్ రైడింగ్ కు అనుమతి లేదన్నారు. డిసెంబర్ 31 వేడుకలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో పోలీసులతో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం మత్తులోనే తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో ప్రాణ నష్టం వాటిల్లుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండాలని అన్నారు. యువకులు మద్యం సేవించి రోడ్లపై ఉండవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### మైనర్ బాలురకు తల్లితండ్రులు వాహనాలు ఇవ్వకండి

### కొత్త గూడ ఎస్ ఐ కుశ కుమార్



కొత్త గూడ డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య ) కొత్తగూడ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఎస్ ఐ పి కుశ కుమార్ ముందస్తుగా నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను యువకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలురకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని 31న రాత్రి వేళ సమయంలో అతి వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి పోలీసులకు తల్లితండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యువకులు రాత్రి వేళలో బయట సమయాన్ని గడపకుండా తల్లితండ్రులతోనే న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలన్నారు. 31న యువకులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో డీజే లకు ఎటువంటి అనుమతులు లేవని డిసెంబర్ 31వ తేదీన రాత్రివేళ కేకులు కోసి అల్లర్లు చేయరాదని హద్దు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పమన్నారు.

## టాలెంట్ టెస్టులో మోడల్ స్కూల్ విద్యార్థి

### - సాయిని అభినందించిన ఎంఈఓ



మరిపెడ,డిసెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండలంలోని అన్ని హైస్కూల్ విద్యార్థులకు మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు టీఎస్ మోడల్ స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి గండి సాయి ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచాడు. జెడ్పిహెచ్ఎస్ మరిపెడ హై స్కూల్ కు చెందిన విద్యార్థి దామోదర్ ద్వితీయ స్థానంలో నిలిచాడు ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి గండి సాయికి మరిపెడ ఎంఈఓ అనిత దేవి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఈ విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ తెలిపారు.ఇలాంటి టెస్టులు భవిష్యత్తులో రాబోయే అన్ని రకాల పోటీ పరీక్షలకు ఒక అనుభవంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధిస్తారని దానికి ఈ పరీక్షలు దోహదపడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హై స్కూల్ సోషల్ సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలి






### జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి

కేసముద్రం,డిసెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలని,రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి అన్నారు. కేసముద్రం లయన్స్ క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి కుమారుడు అభయ్ రెడ్డి పుట్టిన రోజు పురస్క రించుకొని సోమవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని 10వ, తరగతి విద్యార్థులకు సుమారు రూ.8 వేల విలువైన స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమానికి డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..ఉపాధ్యాయులు లిటిల్ టీచర్స్ కార్యక్రమాన్ని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ధైర్యం కలుగుతుందని, తద్వారా నలుగురుతో కలిసి మెలిసి జీవితం కొనసాగించగలుగుతారని, భవిష్యత్ కు బాటలు వేసుకోగలుగుతారని అన్నారు .రానున్న పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రంలో ఉత్తమంగా నిలపాలని దానికై విద్యార్థులు ఉపా ధ్యాయుల సూచనలను పాటిస్తూ ప్రతి ఒక్కరు మంచి గ్రేడింగ్ సాధించ టానికి కృషి చేయాల న్నారు. జిల్లాలో వివిధ సేవా సంస్థలు, వ్యక్తులు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వచ్చి విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ అందివ్వటం చాలా గొప్ప విషయమని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి డీఈవో రవీందర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి**

**ఎంఈఓ కాలేరు యాదగిరి**

విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి,లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.10వ,తరగతి విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సోమలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ రావుల నవీన్ రెడ్డి,ట్రెజరర్ సత్యనారాయణ,చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ కటకం చంద్రశేఖర్, లక్కాకుల సత్యనారాయణ, క్లబ్ సభ్యులు బెజ్జం ప్రేమ్ కుమార్, చింతా కర్ణాకర్, ఎర్నం శ్రీ రాములు, పరాంకుశం శ్రీహరి , శ్రీనివాస్ రెడ్డి,మారం సమ్మిరెడ్డి, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలి







### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్.

కొత్తగూడ డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం పార్టీ జిల్లా నాయకులు, బూర్కా వెంకటయ్యలుమాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హోం శాఖ మంత్రి అమిత్ షాన్ వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదని ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే. అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం విచారకరం అని వారు అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలపై రుద్దుతూ దేశంలో మత ఘర్షలకు రెచ్చగొట్టుతూ హిందూ మతం వాదాన్ని దేశంలో ప్రచారం చేస్తూ దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమైనదని వారు అన్నారు.రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమంలో నాయకులు పసునూరి రాజమల్లు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ కొత్తగూడ మాజీ జడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, రామ్ సింగ్, తోలం నిర్మల, మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, సువర్ణపాక నరసయ్య (బాబీ), సుధాకర్, గట్టి సాంబయ్య, మేడ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాద్ పట్టణ అభివృద్ధికి సహకరించండి

### జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పల్వాయి రామ్మోహన్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న,వార్డు కౌన్సిలర్లు రఘు,చిట్యాల జనార్ధన్,శంకర్ మరియు జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల సుధీర్ రెడ్డి తదితరులు కలిసి సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటొతు హుస్సేన్ నాయక్ ని కలిసి మహబూబాద్ పట్టణ అభివృద్ధికిసహకరించలని కోరారు.మహబూబాబాద్ మున్సిపాలిటీ కురవి రోడ్డు నుంచి బెతోల్ వరకు 4లైన్ బిటి రోడ్డు నిర్మాణం,గాయత్రి గుట్ట నుండి జమాండ్లపల్లి వరకు 4లైన్ రోడ్డు నిర్మాణం మరియు సెంట్రల్ లైటింగ్ తో పాటు డివైడర్స్ నిర్మాణం,మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిగ్నల్ కాలనీ దగ్గర్లో రైల్వే బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణం,మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లను 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కొరకు,నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 5000 ఇండ్ల నిర్మానించాలని,25 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వివిధ శాఖల నుంచి దాదాపు 300 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని కోరారు.జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ స్పందిస్తూ తప్పకుండా పై అభివృద్ధి కార్యక్రమాల గురించి వివిధ శాఖల కేంద్ర మంత్రులను కలిసి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న గిరిజన సిఆర్టిల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### మాజీ సర్పంచ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ రమేష్



గూడూరు డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గిరిజన సిఆర్టి ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ సర్పంచ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోతు రమేష్ అన్నారు, సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్నా దాదాపు రెండు వేల మంది కాంట్రాక్టు ఉపాధ్యాయుల సేవలను గుర్తించి మానవీయకోణంలో ప్రభుత్వం అలోచించి వెంటనే వారి సమస్యలను పరిష్కారం చేయాలనీ ఇరవై ఏండ్లుగా గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల్లో చాలి చాలని జీతాలతో ఉద్యోగభద్రత లేకుండా కనీస సౌకర్యాలు లేని మారు మూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతో మంది గిరిజన బిడ్డలకు విద్యను అందించడంలో సి ఆర్ టిలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని. మహిళా సి ఆర్ టి లకు మేటర్నిటి లివ్స్ కానీ,చైల్డ్ కేర్ లివ్స్ కానీ లేదా ప్రమాదవషాత్తు చనిపోయిన సి ఆర్ టి లకు గ్రాడ్యూటీ కానీ ఎలాంటి వైద్య సదుపాయాల వెసులుబాటు కూడా లేకుండా కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని రాష్ట్రంలో చాలా ఆశ్రమ పాఠశాలలల్లో పదవతరగతి పరీక్షల్లో ఉత్తీర్నత సాదించడంలో సి ఆర్ టి ల పాత్ర ఎంతో ఉందని ప్రభుత్వం ఇలాగే కాలయాపన చేస్తే రేపు జరగబోయే పరీక్ష ఫలితాల్లో గిరిజన పిల్లలు నష్టపోయే అవకాశాలు ఉన్నందున ప్రభుత్వం మానవతాదృక్పథంతో అలోచించి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్టి లను రెగ్యులర్ చేసి వారి భవిష్యత్తుకు ఆసరాగా నిలవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలి



### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న డిమాండ్

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య):వామపక్ష పార్టీలు సిపిఎం సిపిఐ న్యూ డెమోక్రసీ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్క రూను ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం అజయ్ సారధి సిపిఐ సమ్మెటరాజమౌళి సిపిఎం. గుజ్జు దేవేందర్ సిపిఐ ఎంఎల్. పగిండ్ల యాకయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాదుల శ్రీనివాస్. విజయ్ సారధి. మండల వెంకన్న. పాయంంచిన చంద్రన్న. మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత పై వ్యంగంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బిజెపి మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయటపడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం పార్లమెంటు ప్రతిష్టను అగౌరవపరచడం రాజ్యాంగ విలువలను అవమానించడమే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ఆదాని కుంభకోణాలు బయటపడకుండా ఉండేందుకు జమిలీ ఎన్నికలు అని కొత్త ఎజెండాను దేశ ప్రజలను దరిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జమిలీ ఎన్నికలు అన్నారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంటు సమావేశాల సమయం వృధా చేయడం సరైనది కాదన్నారు. యావత్ భారత ప్రజలను అవమానపరిచే విధంగా అంబేద్కర్ను అవమానపరిచే వాక్యాలపై అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. బానోతు సీతారాం నాయక్ పెరుగు కుమార్ రేప్పల్లి నవీన్. హలావత్ లింగన్న. సామ పాపయ్య. దుడ్డేలా రామ్మూర్తి. చింతకుంట్ల వెంకన్న. బీరవెల్లి రవి. బండపల్లి వెంకటేశ్వర్లు. రావుల రాజు. చాగంటి భాగ్యమ్మ. చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. దేవత హేమ నాయక్. నక్క సైదులు. బానోతు వెంకన్న. బట్టు చైతన్య. తెల బోయిన లక్ష్మణ్. పర్వత కోటేష్. తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ స్వచ్ఛ ఆటో డ్రైవర్ల ధర్నా





### మా బ్రతుకులను ఆగం చేయకండి

### మా కుటుంబాలు రోడ్డున పడుతాయంటు ఆవేదన

### స్వచ్ఛ ఆటో డ్రైవర్లను శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్30 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో ప్రైవేట్ డ్రైవర్లు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు.ఎన్నో సంవత్సరాలుగా గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మాపై కావాలని,మా ఉద్యోగాల నుండి తోలగించి మమ్మల్ని,మా కుటుంబాలను రోడ్డున పడేయడం సరైంది కాదని ఆవేదన చెందారు.గ్రేటర్ లో పని చేసే163 ప్రైవేటు డ్రైవర్ల లను శాశ్వతంగా విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీ పరిధిలో కార్మికులుగా పనిచేస్తున్నామని,ప్రైవేటు స్వచ్ఛ ఆటో డ్రైవర్లను కాదని కొత్తగా కార్మికులను నియమించేందుకు గ్రేటర్ మున్సిపాలిటీ మేయర్ ప్రయత్నిస్తున్నారని డ్రైవర్లు వాపోయారు.స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు న్యాయం జరగకపోతే భవిష్యత్తులో ధర్నాలు చేపడతామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం




**కుల వివక్షతను తరిమికొడదాం**

**అంటరానితనాన్ని అరికడదాం**

**ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది.ఎంపీడీవో ఆంజనేయులు**

పరకాల రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలో తహసిల్దార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మండలం పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అంటరానితనాన్ని అరికట్టాలని కుల వివేక్షతను తరిమికొట్టాలని అన్నారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1995 ననుసరించి అంటరాని తనం మరియు యస్.సి,యస్.టి ల పై జరుగుతున్న అత్యాచారాలు రూపు మారడం కొరకు ప్రతి నెల చివరి పనిదినాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి యస్.సి యస్.టిలు అదిక సంఖ్యలో పాల్గొని సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దారు జంగా లక్ష్మన్ కుల వివక్ష పోరాట సమితి పరకాల పట్టణ అధ్యక్షుడు కుమార్, ఏపిఓ ఇందిర, ఏపియం క్రాంతి. రెవిన్యూ ఇన్స్పెక్టర్ దామోదర్. పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ . ఐసిడిఎస్ సూపర్వైజర్ పుణ్యవతి. అంగన్వాడీ టీచర్స్ మరియు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవి,రచయిత ఈసం అమర్ నాథ్ కి సన్మానం



కొత్తగూడ, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య) విజయవాడ కె. బి. యన్. కళాశాల కొత్తపేట ఆవరణ లో కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో, ఈనెల అనగా (డిసెంబర్ 28, 29) తేదీలలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తగూడ మండలం ముస్మి గ్రామానికి చెందిన కవి, రచయిత ఈసం అమర్ నాథ్ కు ప్రతినిధిగా పాల్గొనే అవకాశం కల్పిం చడం జరిగింది. అలాగే యువకలాల సమ్మేళనం, వివిధ కవితా ప్రక్రియలలో పాల్గొని ప్రతిభ కనబరిచి నందుకు ప్రముఖ సినీ గేయ రచయితలు భువన చంద్ర, కోసరాజు చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ తెలుగు రచయి తల మహాసభల అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డా. జి.వి పూర్ణచందు, లేనిన్ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ కావ్య



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య:హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అంధ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనపరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిల్ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత నలివేల కుమారస్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు ఎంపీ డా.కడియం కావ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పులి కదలికలపై రేంజ్ పరిధిలో ప్రత్యేక దృష్టి ఉంది







**పులి కదలికలపై కొత్తగూడ ప్రజలు భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదు**

**ప్రత్యేక టీంలతో కొత్తగూడ రేంజ్ పరిధిలోని పులి కదలికల నేపథ్యం లో**

**అడవులను జల్లెడ పడుతన్న అటవీ శాఖ అధికారులు**

**వివరాలు వెల్లడించిన కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్**

కొత్తగూడ, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య)గత కొన్ని రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో పులి కదలికలపై కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ రేంజ్ అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.... పులి సంచరిస్తున్నటువంటి ప్రాంతాలపై కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి పులి కదలికలు ఉన్న ప్రాంతాలపై ట్రాప్ కెమెరాల ఏర్పాటు మరియు వాచ్ టవర్ల మీద నుండి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కొత్తగూడ ఎఫ్ ఆర్ వో వజాహత్ పేర్కొన్నారు.... గత మూడు రోజుల కిందట కొత్తగూడ రేంజ్ పరిధిలోని సాదిరెడ్డిపల్లి ప్రాంతంలోని ముసలిమడుగు వద్ద గుర్తించిన పులి పాదముద్రల ఆధారంగా అటవీశాఖ అధికారులు రేంజ్ పరిధిలోని ఉన్నటువంటి దట్టమైన అటవీ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు... ఈ సందర్భంగా కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్ మాట్లాడుతూ కొత్తగూడ రేంజ్ పరిధిలోని ప్రజలు ఎవరు కూడా పులి కదలికలపై భయభ్రాంతులకు గురి చెందవలసిన అవసరం లేదని, ప్రస్తుతం సోమవారం జరిగినటువంటి క్షేత్రస్థాయి పర్యటనలో పులి ఆనవాళ్లు ఏమి గుర్తించలేదని, ప్రజలు తమ వ్యవసాయ పనులు సాయంత్రం ఐదు గంటల లోపు ముగించుకొని తమ ఇండ్లలో ఉండేటట్టు చూసుకోవాలని, పులికి ఎటువంటి హాని కలిగించకుండా, పులి పాసింగ్ అవ్వడానికి ప్రజలందరూ సహకరించాలని, పులి కదలికలకు కు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని చేరవేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. సాధారణంగా పులి ఈ చలికాలంలో మేటింగ్ సీజన్ కాబట్టి గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇలా గత నాలుగు సంవత్సరాల నుండి పులి కదలికలు ఉన్నాయని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎఫ్ఆర్ఓ వజహత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కరుణ, చైతన్య, సెక్షన్ ఆఫీసర్లు రాజేష్, పద్మారావు, బీట్ ఆఫీసర్లు వేణు, సతీష్, ఏనిమల్ ట్రాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### మద్యం సేవించి వాహనాలు

### నడిపితే కఠిన చర్యలు తప్పవు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్



పరకాల రూరల్ డిసెంబర్ 30 మేజర్ న్యూస్: పరకాల పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలందరూ మరియు ముఖ్యంగా యువత నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలనినూతన సంవత్సర వేడుకలలో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమైనర్ బాలురకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని 31న రాత్రి వేళ సమయంలో అతి వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది . కావున మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలలో డీజేలు పెట్టకూడదని నిబంధనలు అతిక్రమించి పెట్టినచో సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై కాలనీలలో అల్లర్లు సృష్టిస్తే కటకటాలు లెక్క పెట్టాల్సిందేనని చట్టం తను పని తాను చేసుకుంటుందని అన్నారు. పరకాల పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలందరికీ మరియు పోలీస్ సిబ్బందికి సిఐ క్రాంతి కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### నల్లగొండకు తరలిన సిపిఐ శ్రేణులు



కురవి ,డిసెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య ):నల్లగొండ లో జరుగు సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు డోర్నకల్ నియోజకవర్గ సిపిఐ పార్టీ శ్రేణులు నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి నాయకత్వంలో భారీగా తరలి వెళ్లాయి.కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న డోర్నకల్ మండల కార్యదర్శి తురక రమేష్ మరిపెడ మండల కార్యదర్శి మారగని బాలకృష్ణ, బుర్ర సమ్మయ్య, రమేష్,కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య,బస్వ కొమరయ్య, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల 6 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి





### సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి

హనుమకొండ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య ,కాకతీయ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డ్స్, సానిటేషన్ కార్మికుల 6 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే ఇప్పించాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 6 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా కాకతీయ మెడికల్ కాలేజీలో సెక్యూరిటీ శానిటేషన్ హాస్టల్లో 80 మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరందరికీ గతంలో విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బులు నుండి జీతాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు. మార్చి 2024 నుండి ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతాలు వస్తాయని చెప్పి నాలుగు నెలలు సాయి సెక్యూరిటీ సర్వీస్ ద్వారా జీతాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఆ తర్వాత నుండి నేటి వరకు 6 నెలలుగా జీతాలు రాకపోవడంతో కార్మికుల యొక్క కుటుంబాలు గడవక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అప్పులు తెచ్చి కుటుంబాలను, ఇంటి అద్దెలను చెల్లిస్తూ నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని పెండింగ్ లో ఉన్న జీతాలను ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాల సెక్యూరిటీ సానిటేషన్ వర్కర్లు అల్లం రమేష్, ప్రశాంత్, శశిధర్, కిషన్, జి రమేష్ ,కిషోర్, పరమేష్, రత్నాకర్, వంశీ, రాజకుమారి, కవిత, రాణి, కోమల, నజియా తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి భర్త రఫ్‌చేయాలి



### అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

జఫర్ గడ్, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య:అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్దేశ్య పూర్వకంగానే అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని, మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ ఇప్పుడు ఈ దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని శాస్త్రాన్ని రాజ్యాంగంలో చో అమలు చేయాలని కుట్రలో భాగంగానే అమిత్ షాభారత రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా, ఈ దేశ ప్రజలను అవమానించేలా, పార్లమెంటు నిస్సిగ్గుగా మాట్లాడాలని విమర్శించారు. బీహార్ అంబేద్కర్ ఆనాడే మన సంస్కృతిని వ్యతిరేకించి ఇది అమలు జరుగుతే అణగారిన వర్గాల స్థితిగతులు మరింత దయనీయంగా మారుతాయని ప్రజలను మేల్కొల్పడం కోసం తాను స్వయంగా మన సంస్కృతిని తగలబెట్టారని అన్నారు. దీన్ని జీర్ణించుకోలేని ఆర్ఎస్ఎస్ బిజెపిలో అంబేద్కర్ అన్న గిట్టడం లేదని, హిందుత్వ భావాజాలాన్ని ప్రజల్లోకి నొప్పించడం వీలు కావడం లేదని కుట్ర బుద్ధితో ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి రెచ్చగొట్టి మత కల్లోలాలు సృష్టించి పగ్గం గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ , పార్టీ నాయకులు నీరటి కొమురయ్య, ఎర్ర రవి, జి కొమురయ్య, డి లక్ష్మి, శోభ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.